క్లుప్తంగా

కార్యవర్గం ఎన్నిక



సంతోష్‌ను సన్మానిస్తున్న సభ్యులు

కుభీర్: మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాలులో కుబీర్ మాదిగ సంఘం కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం గ్రామ అధ్యక్షుడిగా గోరేకర్ సంతోష్, ఉపాధ్యక్షుడిగా గోనె సాయినాథ్, కోశాధికారిగా మెన్నెల సతీశ్, సభ్యులుగా సాయినాథ్, విఠల్, సురేశ్, దత్తు, సంబాజీ, దేవా, ఆనంద్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

ఖానాపూర్: వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎస్సై లింబాద్రి అన్నారు. గురువారం పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్‌హాల్లో ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లు, టాటా మ్యాజిక్ వాహనదారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యూనియన్ నాయకులు ఉన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్



ఓటు చూసుకుంటున్న విద్యార్థులు

లక్ష్మణచాంద: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పీచర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులే నాయకులుగా, ఎన్నికల అధికారులుగా విధులు నిర్వర్తించారు. స్కూల్ లీడర్, గేమ్స్ కన్వీనర్ ఎన్నిక కోసం నిర్వహించిన ఎన్నికలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు సాయికృష్ణ, సర్పంచ్ లత, ఎంపీటీసీ రాజేశ్వర్, స్కూల్ యాజమాన్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టై, బెల్టులు పంపిణీ



పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

కుంటాల: మండలంలోని లింబా(కే) ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెచ్‌ఎం మిట్టపల్లి నర్సయ్య వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గురువారం టై, బెల్టులను పంపిణీ చేశారు. వీటి విలువ రూ.తొమ్మిది వేల వరకు ఉంటుందని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మోరె ఆనందరావు పటేల్, ఎంపీటీసీ గిరీష్, ఎస్‌ఎంసీ చైర్మన్ రాములు, వీడీసీ చైర్మన్ దయానంద్ పాల్గొన్నారు.

సాగులో మెలకువలు పాటించాలి

కుంటాల: వరి సాగులో రైతులు మెలకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏఈవో గణేశ్ అన్నారు. గురువారం మండలంలోని అందాకూర్ గ్రామంలో వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు చేపట్టాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం



పరీక్షిస్తున్న వైద్యుడు

సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో గురువారం రాంరెడ్డి కంటి దవాఖాన(నిర్మల్) ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 14 మందికి మోతెబిందు సమస్య గుర్తించామని వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కోసం తరలింపు

ఖానాపూర్: పట్టణంలోని అమూల్యా ఐకేర్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి సమస్యతో బాధపడుతున్న 10 మందిని ఆపరేషన్ నిమిత్తం ఆర్మూర్‌లోని ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు నేత్ర సహాయ నిపుణులు వై.భీంరావు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వెంకటస్వామి, శ్రీనివాస్, సంజీవ్‌రావు, చంద్రశేఖర్, జితేందర్, గంగాధర్, మంజుల, ఇర్ఫాన్, సందీప్ తదితరులు ఉన్నారు.

వజ్రాయుధం.. ఓటుహక్కు

- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం
- గ్రామాల్లో అవగాహన ర్యాలీలు



సోన్‌లో పాఠశాల నుంచి ర్యాలీ తీస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు

భైంసాటౌన్: ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని.. 18 ఏళ్లు నిండినవారు విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని గురువారం పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీశారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌రావు, డీటీ అశోక్, టీచర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యాభారతి ఒకేషనల్, జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవం నిర్వహించారు.

ఖానాపూర్: ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ పట్టణంలో అధికారులు, విద్యార్థులు ర్యాలీ తీశారు. స్థానిక జగన్నాథ్‌రావు చౌరస్తాలో ఓటు హక్కు నమోదుపై ప్రతిజ్ఞ చేయించారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో మల్లేశ్, ఎస్సై లింబాద్రి, డిప్యూటీ తహసీల్దార్ మంజుల, ఆర్‌ఐ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

సారంగాపూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంపీపీ పఠాని రాధ, ఎంపీడీఓ సరోజ, ఎంపీవో తిరుపతిరెడ్డి, పశువైద్యాధికారులు ముక్తార్, జమీల్, ఐకేపీ, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

కడెం: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి, పీడీ వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్ రాజన్న, స్వామి, ఆర్‌ఐ లక్ష్మణ్, రమేశ్, రాజు ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని దేగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓటరు అవగాహన ర్యాలీ తీశారు. ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్, ఉపాధ్యాయులు భూమేశ్, బాజిరెడ్డి, సురేఖ, రాజ్‌కుమార్, గంగాధర్, భాగ్యజ్యోతి, ప్రేమలత పాల్గొన్నారు.

సోన్: మండల కేంద్రంలో జెడ్పీఎస్‌ఎస్ విద్యార్థులతో కలిసి అధికారులు పాఠశాల నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో మోహన్‌రెడ్డి విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానోపాధ్యాయురాలు ఆరాధన, మంజులారెడ్డి, గంగామణి, పోలీసులు, అంగన్‌వాడీ సిబ్బంది, కార్యదర్శి లక్ష్మణ్ ఉన్నారు.



ఖానాపూర్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు



లోకేశ్వరం ఐకేపీ కార్యాలయం వద్ద..

కుంటాల: మండలంలోని గ్రామాల్లో ఓటరు దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఏవో సోమలింగారెడ్డి, ఎస్సై హన్మాండ్లు, డీటీ నరేశ్‌గౌడ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ పాల్గొన్నారు.

ముధోల్: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేశ్ ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేయించారు.

మామడ: మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలల్లో ఓటరు దినోత్సవం నిర్వహించారు. కొరిటికల్ ఉన్నత పాఠశాలతోపాటు న్యూలింగంపల్లి పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో రమేశ్, పంచాయతీ కార్యదర్శి సురేశ్, ఉపాధ్యాయులు షేక్‌హుస్సేన్, తిరుపతి పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో తహసీల్దార్ మోతీరాం, గ్రామాల్లో బీఎల్‌వోల ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవం నిర్వహించారు. డీటీ రవీందర్, జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, ఎంపీడీవో సోలమాన్‌రాజ్, ఐకేపీ ఏపీఎం మల్లేశ్, ఎంపీటీసీ జయసాగర్, భోజన్న, కపిల్, రాజేశ్వర్, సుధాకర్‌సింగ్ ఉన్నారు.

కుభీర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. రెవెన్యూ, ఐసీడీఎస్ అధికారులు బస్టాండ్ ఓటరు ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ ఎం.సోము, డీటీ పద్మ, ఆర్‌ఐలు నిర్మల, విజయ్, అధికారులు రాజు, కలీల్, తాహెర్ తదితరులు ఉన్నారు.

తానూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ తీశారు. తహసీల్దార్ లింగంమూర్తి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గణేశ్ ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి):మండల కేంద్రంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐలు వేణుగోపాల్, సుమలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజనీదేవి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పాఠశాలలు, కేజీబీవీతోపాటు లక్ష్మణచాంద సహకార జూనియర్ కళాశాలలో దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ భోజన్న విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.



భైంసాలో ఆర్డీవో కోమల్‌రెడ్డి, విద్యార్థుల ర్యాలీ



తానూరు: ఎల్విలో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు



కుభీర్ బస్టాండ్ వద్ద..



కుంటాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



లక్ష్మణచాంద కేజీబీవీలో మానవహారం..



సారంగాపూర్‌లో అధికారులు, నాయకుల ప్రతిజ్ఞ



కడెంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



భైంసారూరల్: దేగాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



మామడ: కొరిటికల్ ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ

నేటి నుంచి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ

ఖానాపూర్: పట్టణంలో హైటెక్ సిటీలోని ఇండోర్ స్టేడియంలో శుక్రవారం నుంచి బ్యాడ్మింటన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల స్థాయి పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 98668 15272 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

భైంసాటౌన్: పట్టణంలోని కిసాన్‌గల్లి శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'ప్రకృతి సమతుల్యత-జంతువుల రక్షణ' అనే అంశంపై ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు పోటీలు ని ర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. దా విఠల్, శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు భోజన్న ఉన్నారు.

పంచాయతీ భవనం అప్పగింత

ముధోల్: మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ భవనాన్ని స్వయం సహాయక సంఘాలకు గురువారం అప్పగించారు. నూతన పంచాయతీ భవనాన్ని నిర్మించడంతో పంచాయతీ తీర్మానం మేరకు ఖాళీ అయిన పాత పంచాయతీ భవనాన్ని 248సంఘాలకు అప్పగించినట్లు సర్పంచ్ రాజేందర్ తెలిపారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ఖానాపూర్: వివేకానందుడు, సుభాశ్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఏబీవీపీ విభాగ్ ఎస్‌ఎఫ్‌ఎస్ కన్వీనర్ శివకుమార్, ఐసీడీఎస్ సీడీపీవో సరిత, సూపర్‌వైజర్ నిర్మల, కృష్ణవేణి, రాజశేఖర్, ప్రసాద్, శివ, సత్యనారాయణ ఉన్నారు.

సన్మానం

ఖానాపూర్: కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన బానావత్ గోవింద్‌ను గురువారం ఆ పార్టీ నాయకులు పట్టణంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడారు. గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతోపాటు పార్టీ బలోపేతానికి పాటుపడతానని అన్నారు. కార్యక్రమంలో రానమల్ల అశోక్, మ్యాదరి రాజేశ్వర్, చింతల శ్రీనివాస్, షేక్ షమీ, ముజ్జు తదితరులు ఉన్నారు.

హైదరాబాద్ తరలిన కాంగ్రెస్ నాయకులు

కుంటాల: హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ బూత్‌స్థాయి కన్వీనర్ల సదస్సుకు మండలం నుంచి ఆ పార్టీ నాయకులు తరలివెళ్లారు.జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లోని నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు.

ఖానాపూర్: హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బూత్ కన్వీనర్ల శిక్షణకు మండలానికి చెందిన ఆ పార్టీ నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చిన్నం సత్యం, మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్‌పాషా, పట్టణాధ్యక్షుడు నిమ్మల రమేశ్, అమానుల్లాఖాన్, కంటం రవి, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

కడెం: హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశానికి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్ రెడ్డి, మండలాధ్యక్షుడు మల్లేశ్, నాయకులు వాజిద్ ఖాన్, కట్ల సాగర్, రహీం, భూషణం ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.



సమావేశం వద్ద కడెం మండల నాయకులు

'విద్వేషాలు రెచ్చగొడితే పీడీయాక్ట్'



రౌడీషీటర్ల వివరాలు పరిశీలిస్తున్న సీఐ రాజారెడ్డి

భైంసాటౌన్: అసాంఘిక కార్యకలాపాలు, మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని భైంసా పట్టణ సీఐ రాజారెడ్డి రౌడీషీటర్లను హెచ్చరించారు. గురువారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పలువురు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు నేరాలకు పాల్పడకుండా..సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. నేర ప్రవర్తన మానుకున్నవారిపై రౌడీషీట్ తొలగించేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంటుందని.. వీరితో ఎవరైనా ఇబ్బంది పడితే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎస్సైలు సందీప్, అమోస్, సిబ్బంది ఉన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు



విజేతగా నిలిచిన వెంకటాద్రిపేట్ జట్టు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో మంగ్లరపు సుశీల-రాములు జ్ఞాపకార్థం వారి కుమారుడు పోశెట్టి బాలాజీ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓంకారేశ్వర క్రికెట్ టోర్నీ గురువారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో బెస్తవార్‌పేట్ జట్టుపై వెంకట్రాదిపేట్ జట్టు 27 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌ను కూనం సందీప్(వెంకట్రాదిపేట్ జట్టు) కైవసం చేసుకున్నాడు. విజేతగా నిలిచిన వెంకటాద్రి పేట జట్టు కు రూ.10వేలు, రన్నరప్‌గా నిలిచిన బెస్తవార్ జట్టుకు రూ.5 వేల నగదు, ట్రోఫీలను అందించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు సహదేవ్, రాములు, చంద్రకాంత్, శంకర్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

ముధోల్: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షుడు రాహుల్ అన్నారు. గురువారం ముధోల్‌లోని జూనియర్ కళాశాలలో నిర్వహించిన డివిజన్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయకుండా విద్యార్థులను చిన్నచూపు చూసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా వెంటనే స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో ఉన్న కొనసాగుతున్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి విద్యార్థులకు అన్ని వసతులను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఐఎస్‌బీ విద్యార్థి సంఘం నాయకులు గంగాప్రసాద్, రమేశ్, శివప్రసాద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన మహాలక్ష్మి ఆలయం

- నేటి నుంచి మొగ్గిలో జాతర ఉత్సవాలు
- అంతర్రాష్ట్ర మల్లయోధులకు కుస్తీ పోటీలు



మహాలక్ష్మి ఆలయం

తానూరు: మండలంలోని మొగ్గి గ్రామంలో మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం నుంచి రెండు రోజులపాటు ఆలయంలో ఉత్సవాలు జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం మహాలక్ష్మి, పోచమ్మ ఆలయంలో బోనాలతో నైవేద్యం సమర్పించి పూజలు చేస్తారు. అనంతరం ప్రత్యేక రథంలో గ్రామంలోని వీధుల గుండా మహాలక్ష్మి అమ్మవారి శోభాయాత్ర నిర్వహిస్తారు. ఈ వేడుకలో పాల్గొంటే మంచి జరుగుతుందని గ్రామస్తుల నమ్మకం. శనివారం ఉదయం మహాలక్ష్మి ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలనంతరం భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. మండలంతోపాటు మహారాష్ట్ర భక్తులు జాతరకు తరలివస్తారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

రేపు కుస్తీ పోటీలు..

జాతర సందర్భంగా శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఆలయ కమిటీ, వీడీసీ ఆధ్వర్యంలో మల్లయోధులకు కుస్తీ పోటీలు నిర్వహించనున్నారు. మండలంతోపాటు అంతరాష్ట్ర మల్లయోధులు ఇందులో తలపడతారు. ప్రథమ బహుమతిగా రూ.7,051 వెండి కడియం, ద్వితీయ బహుమతిగా రూ.5,051 అందించనున్నారు. జాతర సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

వరల్డ్ విజన్ సేవలు అభినందనీయం



చద్దర్లు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ శ్రీలత

లక్ష్మణచాంద: వరల్డ్ విజన్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని తహసీల్దార్ శ్రీలత పేర్కొన్నారు. గురువారం మండలంలోని మునిపెల్లిలో వరల్డ్ విజన్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 80 పేద కుటుంబాలకు రూ.80 వేల విలువైన చద్దర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ బ్రహ్మన్న, మునిపెల్లి వీడీసీ సభ్యుడు వెంకట్ రెడ్డి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

వసతిగృహాల్లోని సమస్యలు పరిష్కరించాలి

భైంసా: జిల్లాలోని కేజీబీవీ, గురుకులాలు, గిరిజన, ఆశ్రమ, మైనార్టీ పాఠశాలలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాల్లో సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జన సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి వల్లపు తులసీరాం అన్నారు. గురువారం భైంసాలో ఆయన మాట్లాడారు. వసతి గృహాల్లో తరగతి గదులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. మెనూ పాటించడంలేదని ఆరోపించారు. అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

వైకుంఠధామంలో నీటి సౌకర్యమేది.?







సారంగాపూర్ మండలంలోని యాకర్‌పెల్లిలో వైకుంఠధామం అధ్వానంగా మారింది. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి మందుబాబులకు నిలయమైంది. పైప్‌లైన్ కనెక్షన్ ఇచ్చినా విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఇక్కడున్న బోరు నిరుపయోగంగా మారింది. అంత్యక్రియల అనంతరం స్నానాలు చేసేందుకు నీళ్లు లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. - సారంగాపూర్

భక్తుల సందడి

కుంటాల: మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. మహిళలు సాయినామ స్మరణ చేస్తూ ఆలయానికి పాదయాత్రగా చేరుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.